ఉల్లిపాయ వేసి, అలాచేస్తేగాని మాఅమ్మను శపిస్తానంటాను.
ఇందుక్రిందకూడా వేపడాలు సైసూటిపాక్ ఇడ్డెన్లు టీ ఉప్మా, అరటికాయబజ్జి, కారబ్బూంది మొదలగునవి అలవాటుచేసుకొన్నాడు యజ్ఞములు ఎవ్వడుచెయ్యకపోబట్టి. యజ్ఞాలుఎవరేనాచేస్తే ఆయనకు ఎలాగో రోజెళ్ళిపోయేది. తన Peons కి వంటచేతకాదుట. అందుచేతభూలోకంలోకేపంపిస్తున్నాడు వాళ్ళని Cooking trainingకి మానాన్నకూడా కొందర్ని అలాగే ట్రెయినింగుకు పంపించేడు ఒరేయి చాలాఉందిరా కథమళ్ళావచ్చినపుడు చెపుతాను. ఎవరేలా అగోరించినా సరేనా ఉండ్రాళ్ళుతిండంమాత్రం నేమానలేదు.

అవునుగాని నాఉండ్రాళ్ళమాటేంచేసేవ్? అందుకోసమే నేవచ్చాను నీపరీక్ష పేసుచేయించాను చూశావా మరి" అన్నాడు.

"చిత్తంమహాప్రభూ అలాగేపోస్తాను మీకు ఉండ్రాళ్ళు?

ఒరేయి నువ్వు ఎప్పుడుపోస్తావో ఉత్తరం రాయి అని ఓ కాయితంమీద రాసి ఇచ్చేడు ఎడ్రెస్ తనది. అందులో విఘ్నేశ్వరుడుగారు జార్జిలింగు.

c/o మహేశ్వరుడుగారు అని ఉంది.

"ఒరే నాకుమధుపర్కములు పని చేయటంలేదు. First class సిల్కుసూట్ కుట్టించాలి లేకపోతే ఇచ్చేయేడు నీపరీక్ష ఫేలుచేస్తాను. అలా చేస్తే పాస్ చేస్తాను.

"చిత్తంబాబూ అలాగే కుట్టిస్తాను" అన్నాను "సరే" అని మాయమయ్యాడు.

నా ఉండ్రాళ్ళసంగతి తరువాత మనవిచేసుకొంటాలెండి.

# స్త్రీహృదయము.

లక్ష్మణదాసునాయుడు.

భార్య:—ఏమండోయ్, యివ్వాళ్ల మదన్ థియేటర్సువారు శైలామజ్నూ టాకీ ప్రదర్శించుతారట.

భర్త:—అయితే నేమంటావ్?

భార్య:—అనే దేమున్నది. మనమిద్దరము Attendance వెయ్యాలనే.

భర్త:—అబ్బే, అదంత మంచికథగాదు. దాన్లోలవర్సు ఇద్దరు చాలకష్టాలకు లోనై ఆఖరున మరణించుతారు.

భార్య:—అట్లయితే నాకమిక్కిలియిష్టము. కాముకు లిరువురుచివరన సుఖపడే Plot నాకంతరుచించదు.

భర్త:—అవునులే. Tastes differ widely అన్నారు. నేనుదుఃఖాంతములగు కథలను డిస్లైకుచేస్తాను. నీకంతగా వెళ్ళాలనివుంటే వెళ్లు. నన్ను మాత్రము ట్రబుల్ చెయ్యొద్దు.

భార్య:—నేనుపొరుగింటి మాణిక్యమ్మతో కలిసిపోతానులెండి. నాకు చూడాలని చెడ్డసరదాగా ఉంది.


భర్త:—సరే, అట్లేకానిమ్ము.

మధుసూదన్‌యొక్క భార్య మణి. ఇరువురు విశాఖపట్టణములో ఒంటరిగాపురము చేస్తూన్నారు. మధుసూదన్‌కు పాతికేళ్ళు 489. కోఆపరేటివ్ బ్యాంకులో గుమాస్తాగిరి చేస్తున్నాడు.

అత్తవారిల్లు ఆమహాపట్టణములోనే మరొకవీధిని గలదు. మధుసూదను డెల్లప్పుడు Club friends తో కాలక్షేపణ చేస్తుంటాడు. వారింటికెదురుగా నుండుమేడలో నొకకాలేజీ స్టూడెంటుడున్నాడు. వానిపేరుసుందరుడు. పేరుకు దగినట్లాతడు తన సౌందర్యాతిశయముచే చూపరుల మోహితులజేయును. చామనచాయ క్రాస్డ్ హెడ్, మరిచదివేది ఇంగ్లీషుముక్కలుగదూ! కాబట్టి పాశ్చాత్య నాగరికతయొక్క ఎంబాడిమెంటే Embodiment మనవాడు.

నిత్యము కళాశాలకుపోవుచు వచ్చుచు సుందరుడు మణిదర్శనముచేయుట వాడుక. ఆమెబంగారు వన్నెను ధిక్కరించుమేను, ఆకర్ణాంత విశాలనేత్రాలు, వాల్జెడ దానిచివర వ్రేలాడు రిబ్బను, ప్రక్కపాపిడ, భుజములవరకు వ్రేలాడే లోలకులు, తళుకుగా నామెధరించు తెల్లని సిల్కు Saree అతణ్ని ముగ్ధునిజేసి మోహపాశములచే బంధించినవి. సుందరుని రూమ్‌కు ఒక కిటికీఉంది. అది చాల అడ్వాంటేజియస్ పొజిషన్ లో ఉందిలెండి. దానివద్ద నిల్చొని క్రాపు దువ్వుకొంటూ ననేకపర్యాయము లతడు ఎదురింటిలో ఉన్న మణిని కన్నులారగాంచి ప్రేమ జలధిని మునుగుచుండేవాడు. మణియందుగూడ సుందరుని సైటుతగిలినప్పటినుంచి ప్రేమాంకురములు జనించి దినాభివృద్ధి జెందుచున్నవి. కాని యిద్దరు రెవ్వరు సంభాషించి ఎఱుగరు. సమయముదొరకలేదుగాబోలు.

ఒకనాడు సుందరుడు కాలేజినుంచి రిటర్నవుచు నొకలేఖ మధుసూదన్ ఇంట్లో పడవేసి తనదారినిబోయెను. సాయంకాలము మణికి దొరికిందాలేఖ. మణి దానినిట్లాతురముతో చదువుకున్నది. „నాప్రేమైకసుందరీ. మణీ,



నీకై నాహృదయము పలవరిస్తున్నది. నీవును నాయందట్లే యుంటివని నేనెఱుంగుదు. రేపుసా యంత్రము లైలామజ్నూటాకీ 1 st Show కు పోతానని నీభర్తతో చెప్పి నీవు నన్ను టాకీహాల్ వద్ద కలిసికొనుము"

ఇట్లు,

నీహృదయచోరుడు,

సుందరుడు.

మణిముఖమందానందభాష్పములు రాలినవి. తన మనోహరుని, తన ప్రేమనిధిని కలిసికొను భాగ్యము రేపు గలుగనున్నది. అదేప్రకారమే మణి భర్తయాజ్ఞపొందింది, టాకీ చూడ్డానికి. మర్నాడు 5 గం. మధుసూదనుడు ఆఫీసు నుంచి రాకముందే వంటతయారుచేసి రెడీగా ఉంది. భర్తరాగానే యాతని భుజింపజేసి మాణిక్యమ్మతో బయలుదేరింది మణి టాకీకి సర్వాంగముల నలంకరించుకొని, మధుసూదనుడు Club కు సాగాడు యూషువల్ గానే.

సుందరుడు సాయంత్రం 7 గ॥కు టాకీహాలు వద్ద హాజరైనాడు ఫుల్ సూటులో. మాణిక్యమ్మను సినిమాహాలులోనికి ఎంటరుగానిచ్చి మెల్లగా జారిందిమణి. సుందరుని కలిసికొంది. ఇద్దరు జట్కాఎక్కారు. బండి మనోవేగముతో పోయి సుందరునిరూముముందునిల్చింది. ఇరువురు లోపలప్రవేశించారు. ఇరువురిహృదయాలు ప్రహర్షపులకాంకితములైనవి. గాఢాలింగనము గావించుకొన్నారు. Make hay while sun shines గా మతి? సమయంతప్పితే మళ్లీరాదని. ఆసమయమున నారి మనస్సముద్రములందు భావజంఝామారుతము గట్టిగా వీచుచుండెను. వారి యాలోచనలేమైయుండునో, మరల నింకొక రాత్రియట్టిది లభించునో లేదో యని యుండవచ్చు.

రాత్రి ఇట్టెగడచిపోతోంది. కాలచక్రము మహావేగముగ పరుగిడుతుండెను. రాత్రియంతయు నానందాంబుధి నోలలాడిన వారిరువురికి తెల్లవారుట యనునది భయంకర పిశాచమువలె కనబడుచుండెను. ప్రేమాతిశయముచే సుందరుడింకొకసారి తన మనోహారిణిని మనసార కౌగలించుకొన్నాడు. ముద్దులవర్షము కురిపించాడు. ఇరువురు విధిలేక విడిపోయారు.

రాత్రి club నుంచి 12 గం॥ కు గృహప్రవేశమైనాడు మధుసూదనుడు, మాణిక్యమ్మ ఆటకాగానే మణికొఱకు వెతికి వెతికి యాలస్యమగుటచే నింటికి వెళ్ళింది „మణి వెనకవస్తుందిలే" అని తలచి. భార్యలేమి కాశ్చర్యపడుచు డోలాందోళిత మనస్కుడై రాత్రి విరహవేదనచే గడిపాడు. పాపమారోజు పెట్టిపుట్టలేదు మధుసూదనుడు, మర్నాడు 7 గం॥ కు మణి ప్రెజెంటయింది.

భర్త—ఏమే, రాత్రి ఏఏభూములేలబోయినావు?

భార్య—మీరిట్లా అంటారనే భయంనాకు. సందడిలో మాణిక్యమ్మ నాకగపడలేదు. మా పుట్టింటికెళ్ళి రాత్రిగడిపాను. పొద్దున్నే మా వాళ్ళందరు బలవంతపెట్టినా ఉండకుండా మీరేమనుకుంటారోనని వచ్చాను.

భర్త—ఇకచాలులే. అవును. లెక్చరు, అర్థమయింది.

ఇటువంటివాళ్ళ విషయమేగాబోలు మనపెద్దలు „దివాకాకరుతాభీతా, రాత్రౌతరతి నర్మదాం" అని, అంటారు.